క్లుప్తంగా

జిల్లా న్యాయ సేవా యూనిట్ సభ్యుల నియామకం


కాల్వ శ్రీనివాసరావు


ఎంఎస్ రాఘవరావు

హుజూర్‌నగర్ : మైనర్ బాల బాలికల హక్కుల పరిరక్షణ, మానసిక వికలాంగులైన మైనర్ బాల బాలికల హక్కుల పరిరక్షణ కోసం వేర్వేరుగా రెండు జిల్లా స్థాయి న్యాయసేవ యూనిట్లను నియమిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సింగిరెడ్డి గోవర్ధన్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి శ్రీవాణి అధ్యక్షతన పనిచేసే ఈ రెండు యూనిట్లలో హుజూర్‌నగర్‌కు చెందిన న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, ఎంఎస్ రాఘవరావు, పారా లీగల్ వలంటీర్లు ఖాసీం, అమల, లక్ష్మయ్య, సాయమ్మను నియమించారు. వీరి నియామకం పట్ల శనివారం పలువురు న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

మునగాల : మండలంలోని తాడువాయి గ్రామానికి చెందిన గట్టు ఉపేందర్ శుక్రవారం రాత్రి ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ శనివారం మృతిచెందారు. ఈయన మఠంపల్లి తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. దీంతో మఠంపల్లి మండల తహసీల్దార్ మంగ, కార్యాలయ సిబ్బంది.. ఉపేందర్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపారు. ప్రభుత్వం నుంచి తక్షణ సహాయంగా అందించే రూ.30 వేలను మృతుడి భార్య సృజనకు తహసీల్దార్ అందజేశారు. నివాళులర్పించిన వారిలో మండల ఆర్ఐ జానీపాషా, జూనియర్ అసిస్టెంట్ మోహనకృష్ణ, రికార్డ్ అసిస్టెంట్ చెన్నయయ్య, సైదా, నాగుల్‌మీరా, నాగరాజు ఉన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

మఠంపల్లి : మండలంలోని చౌటపల్లిలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.5 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం స్థానిక దేవాలయ కమిటీ చైర్మన్ సింగారపు సైదులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రామిరెడ్డి ప్రారంభించారు. మాజీ సర్పంచ్‌లు సీతారాంరెడ్డి, వెంకటప్పయ్య, నాయకులు నాగుల్‌మీరా, లింగయ్యయాదవ్, సోమయ్య, శ్రీనివాసరెడ్డి, పెదరాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ మోడ్రన్ కబడ్డీ పోటీల్లో ప్రథమ స్థానం


విద్యార్థినులను అభినందిస్తున్న హెచ్‌ఎం, ఫిజికల్ డైరెక్టర్

మోతె : మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జనవరి 11 నుంచి 13 తేదీల్లో జరిగిన రాష్ట్ర స్థాయి బాలికల జూనియర్ మోడ్రన్ కబడ్డీ పోటీల్లో సూర్యాపేట జిల్లా విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచారు. అందులో మోతె మండలంలోని నామవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు ఉన్నారు. ఈ సందర్భంగా నామవరంలోని పాఠశాలలో శనివారం విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బీఎల్ఎస్ చారి అభినందించి మాట్లాడారు. ఫిజికల్ డైరెక్టర్ కోటేశ్వరరావు, ఉపాధ్యాయుడు మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల వాసవీ క్లబ్‌కు మరో రెండు జిల్లా పదవులు


గరిణే అరుణకుమారి


వీరవల్లి శ్రీలత

నేరేడుచర్ల : నేరేడుచర్ల వాసవీ క్లబ్‌కు మరో రెండు జిల్లా పదవులు దక్కాయి. వాసవీ క్లబ్ డిస్ట్రిక్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్‌గా నేరేడుచర్లకు చెందిన గరిణే అరుణకుమారి, క్లబ్ డిస్ట్రిక్ ఇన్‌చార్జ్‌గా వీరవల్లి శ్రీలత నియమితులయ్యారు. శనివారం వీరికి క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్లబ్ సేవలను మరింత విస్తృతం చేస్తామని తెలిపారు.

మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతమ్మకు సన్మానం


తిరుపతమ్మను సన్మానిస్తున్న రమేష్, తదితరులు

నడిగూడెం : కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ వేపూరి తిరుపతమ్మను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు, కోదాడ పట్టణానికి చెందిన గుండెపంగు రమేష్ శనివారం నడిగూడెంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో దైవస్వరూపి చర్చి సేవకురాలు కలపాల లావణ్య, గుండెపంగు రవి, సమత పాల్గొన్నారు.

నిరుపయోగంగా సెగ్రిగేషన్ షెడ్లు

- చెత్త సేకరణ మరిచిన సిబ్బంది
- అమలుకు నోచుకోని కంపోస్టు ఎరువుల తయారీ

కోదాడరూరల్ : చెత్తను కంపోస్టు ఎరువుగా మార్చాలనే లక్ష్యంతో గత ప్రభుత్వం గ్రామాల్లో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన సెగ్రిగేషన్ షెడ్‌లు నిరుపయోగంగా మారాయి. తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి ఎరువులు తయారు చేసి పంచాయతీలను ఆర్థికంగా బలోపేతం చేద్దామనేది పభ్రుత్వ సంకల్పం. కానీ పాలకులు, అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోతోంది. పంచాయతీల్లో పాలకవర్గాలు ఉన్నంత వరకు గ్రామాల్లో చెత్త సేకరణ జరిగింది. ప్రస్తుతం పాలకవర్గాలు లేకపోవడంతో కనీసం చెత్త సేకరించే నాథుడే కరువయ్యారని కోదాడ మండలంలోని గ్రామాల ప్రజలు అంటున్నారు.

పర్యవేక్షణ లేక..

ప్రతి గ్రామ పంచాయతీకి ఒకటి చొప్పున డంపింగ్ యార్డు, సెగ్రిగేషన్ షెడ్‌లను ఉపాధి హామీ నిధులు రూ.2 లక్షల 10 వేలతో నిర్మించారు. ప్రారంభంలో గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌లు, మల్టీ పర్పస్ వర్కర్ల ద్వారా తడి, పొడి చెత్తను సేకరించి సేంద్రియ ఎరువు తయారు చేశారు. చెత్త సేకరణకు ఇంటికి రెండు చొప్పున ప్లాస్టిక్ డబ్బాలు కూడా పంపిణీ చేశారు. సిబ్బంది వారంలో రెండు మూడు రోజులు గ్రామాల్లో వీధులన్నీ తిరిగి చెత్తను సేకరించి డంపింగ్ యార్డులకు తరలించారు. ఆ తర్వాత ప్రభుత్వం, అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో చెత్త సేకరణ చేస్తున్నారా.. కంపోస్టు ఎరువు తయారు చేస్తున్నారా అని తెలుసుకునేవారు లేకుండా పోయారు. అసలు పంచాయతీ సిబ్బంది కూడా చెత్త సేకరణ చేయడమే మరిచారు. అక్కడక్కడ సేకరించిన చెత్తను కూడా డంపింగ్ యార్డులకు తరలించి మంటపెట్టి కాల్చివేస్తున్నారు. దీంతో కంపోస్టు ఎరువు తయారీ చేయాలనే లక్ష్యం అటకెక్కినట్లు అయింది. కొన్ని గ్రామాల్లో చెత్తను ఊరిబయట వేసి కాలబెడుతున్నారు. ఇప్పటికైనా ప్రస్తుత ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి గ్రామాల్లో చెత్తను డంపింగ్ యార్డులకు తరలించి కంపోస్టు ఎరువు తయారు చేసేలా చర్యలు తీసుకోవాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.


కూచిపూడిలో నిరుపయోగంగా ఉన్న సెగ్రిగేషన్ షెడ్

సిబ్బందిని ఆదేశిస్తాం



గ్రామాల్లో నిర్మించిన సెగ్రిగేషన్ షెడ్‌లను పర్యవేక్షిస్తాం. కొన్ని గ్రామాల్లో చెత్తతో ఎరువులను తయారు చేశారు. వాటిని స్థానిక నర్సరీలలోనే వాడారు. ప్రస్తుతం గ్రామాల్లో తడి, పొడి చెత్తపై ప్రజలకు అవగాహన కల్పించి, చెత్తసేకరణ చేపట్టాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేస్తాం.

– రాంచందర్‌రావు, ఎంపీడీఓ, కోదాడ

‘రైతు భరోసా’ సర్వే వేగవంతం చేయాలి

- ఆర్డీఓ సూర్యనారాయణ

మునగాల : రైతు భరోసా పథకం అమలులో భాగంగా సాగుకు యోగ్యం కాని భూముల సర్వేను వేగవంతం చేయాలని కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ సిబ్బందిని ఆదేశించారు. శనివారం మండలంలోని నేలమర్రిలో నిర్వహించిన సర్వేను ఆయన పరిశీలించి మాట్లాడారు. కాగా, మండలంలోని నారాయణగూడెం, నరసింహులగూడెం, బరాఖత్‌గూడెం, కృష్ణానగర్, నేలమర్రి గ్రామాల్లో సర్వే నిర్వహించినట్లు తహసీల్దార్ వి.ఆంజనేయులు తెలిపారు. సర్వేలో ఏఓ బుంగా రాజు, వ్యవసాయ విస్తరణాధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సాగుకు యోగ్యం కాని భూముల సర్వే

చిలుకూరు : రైతు భరోసా పథకం అమలులో భాగంగా చిలుకూరు మండలంలో రెవెన్యూ, వ్యవసాయాధికారులు శనివారం సాగుకు యోగ్యం కాని భూములపై సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ధృవకుమార్ మాట్లాడుతూ.. మండల పరిధిలోని పాలెఅన్నారం రెవెన్యూ పరిధిలోని గ్రామాల్లో ఇప్పటివరకు 227 ఎకరాలు, కొండాపురం రెవెన్యూ పరిధిలోని గ్రామాల్లో ఒక ఎకరం, చిలుకూరు రెవెన్యూ పరిధిలో 100 ఎకరాలు సాగుకు యోగ్యం కాని భూములను గుర్తించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి శ్రీధర్, ఆర్ఐ మంత్రిప్రగడ సీతారామచందర్‌రావు, శ్వేత, ఏఈవోలు చంద్రశేఖర్, శిరీష, రైతులు తదితరులు పాల్గొన్నారు.


మునగాల : నేలమర్రిలో సర్వేను పరిశీలిస్తున్న ఆర్డీఓ సూర్యనారాయణ

రోడ్డు భద్రత నియమాలపై అవగాహన

కోదాడరూరల్ : రోడ్డు భద్రత నియమాలపై ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని ఎంవీఐ ఎస్‌కె. రాజామహ్మద్ అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఆర్టీసి సిబ్బంది, వాహనదారులు, ప్రయాణికులకు ఆయన అవగాహన కల్పించి మాట్లాడారు. డ్రైవర్లు నిబంధనలు పాటిస్తూ ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది ఉప్పయ్య, జానకిరామ్, నాగేశ్వరరావు, కోటి, డ్రైవర్లు, ప్రయాణికులు ఉన్నారు.


అవగాహన కల్పిస్తున్న ఎంవీఐ రాజామహ్మద్

కేంద్రం మొండి వైఖరి విడనాడాలి

నేరేడుచర్ల : రైతులపై కేంద్రం మొండి వైఖరి విడనాడాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్ అన్నారు. శనివారం నేరేడుచర్లలో జరిగిన రైతు సంఘం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ గత 52 రోజులుగా రైతు నేత జగ్జీత్ సింగ్ ఆమరణ నిరహార దీక్ష చేస్తున్నా కేంద్రం స్పందించకపోవడం అన్యాయమని, అతనికి ఏదైన జరిగితే అందుకు బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేననిచ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసాను పూర్తి స్థాయిలో రైతులకు అందించే విధంగా చూడాలన్నారు. అందరికీ తక్షణమే రుణ మాఫీ చేయాలన్నారు. సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధనుంజయనాయుడు, రైతు సంఘం నేత కత్తి శ్రీనివాస్‌రెడ్డి, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు ఉదర వెంకన్న తదితరులు ఉన్నారు.

మట్టపల్లిలో నిత్యకల్యాణం

మఠంపల్లి: మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో శ్రీరాజ్యలక్ష్మిచెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామినిత్య కల్యాణాన్ని అర్చకులు శనివారం వేద మంత్రాలతో విశేషంగా నిర్వహించారు. ఆలయంలో సుప్రభాతసేవ, నిత్యహోమం, పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్లను అలంకరించి ఎదుర్కోళ్ల మహోత్సవ సంవాదం రక్తికట్టించారు. కల్యాణ తంతులో భాగంగా విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, రుత్విగ్వరణం, రక్షాబంధనం, పంచగవ్యప్రాశన , మధుఫర్కపూజ, మాంగళ్యధారణ ,తలంబ్రాలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీస్వామి అమ్మవార్లను గరుడవాహనంపై ఆలయ తిరుమాడ వీధుల్లో ఊరేగించారు. ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, ఈఓ నవీన్‌కుమార్, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

జీపీ కార్మికులకు వేతనాలు అందించాలి

మేళ్లచెరువు : పంచాయతీ కార్మికులకు వేతనాలు అందించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు వట్టెపు సైదులు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. గత 5 నెలలుగా వేతనాలు అందక పంచాయతీ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

బ్రహ్మ బాబా స్మృతి దినోత్సవం

హుజూర్‌నగర్ : పట్టణంలోని బ్రహ్మకుమారిస్ ఆశ్రమంలో ఆ సంస్థ వ్యవస్థాపకులు బ్రహ్మ బాబా స్మృతి దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీకే త్రివేణి, శైలజ, రాధిక, నాగమణి, పద్మ, రమ, వెంకటలక్ష్మి, మల్లయాద్రి, నరేష్, దయాకర్ పాల్గొన్నారు.

పదోన్నతి పొందిన ఏఎస్ఐకి సన్మానం

అనంతగిరి : మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న తేజావత్ వెంకటేశ్వర్లు ఎస్ఐగా పదోన్నతి పొందారు. శనివారం పోలీస్ స్టేషన్‌లో వెంటేశ్వర్లును అజ్మీరాతండా మాజీ ఎంపీటీసీ బాణోతు ప్రసాద్, గ్రామపెద్దలు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఎం.వెంకట్రాం, రాము తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నేరేడుచర్ల : మండలంలోని దిర్శించర్ల సబ్ స్టేషన్ పరిధిలో 11కేవీ విద్యుత్ లైన్‌కు మరమ్మతులు చేపడుతున్నందున పట్టణంలోని రామాపురం రోడ్డు, పాత నేరేడుచర్ల, కమలానగర్ ప్రాంతాల్లో ఆదివారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్‌కో ఏఈ పందిరి శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

21 నుంచి గ్రామ సభలు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని 11 గ్రామ పంచాయతీల్లో ఈనెల 21 నుంచి 24వ తేదీ వరకు తహసీల్దార్ నాగార్జునరెడ్డి, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు హుజూర్‌నగర్ ఇన్‌చార్జ్ ఎంపీడీఓ లావణ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

నిరుపేదలకు ఇంటి స్థలం ఇవ్వాలని వినతి

గరిడేపల్లి : ఇంటి స్థలం లేని నిరుపేదలకు మొదటి విడతలోనే ఇంటి స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని మండల సీపీఐ కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు కోరారు. ఈమేరకు శనివారం సీపీఐ ఆధ్వర్యంలో గరిడేపల్లి డీప్యూటీ తహసీల్దార్ స్రవంతికి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. సీపీఐ జిల్లా సమితి సభ్యుడు త్రిపురం సుధాకర్‌రెడ్డి, మండల కార్యవర్గ సభ్యుడు ఎడ్ల అంజన్‌రెడ్డి, కడియాల అప్పయ్య, వెంకటరెడ్డి, ఈశ్వరచారి, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు సైదులు, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

షరతులు లేకుండా గ్యారంటీలు అమలు చేయాలి

హుజూర్‌నగర్‌రూరల్ : ఆరు గ్యారంటీలను ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి పోషణబోయిన హుస్సేన్ డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని శ్రీనివాసపురంలో నిర్వహించిన సీపీఎం గ్రామ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏడాదికి 200 రోజులు ఉపాధి హామీ పనులు చేసిన వారికే ఇందిరమ్మ భరోసా పథకం వర్తిస్తుందని ప్రభుత్వం ప్రకటించడం సరైంది కాదన్నారు. భూమిలేని పేదలందరికీ రూ.12 వేలు ఇవ్వాలని కోరారు. సమావేశంలో మండల కమిటీ సభ్యురాలు అధ్యక్షురాలు తంగెళ్ల వెంకటచంద్ర, కొప్పుల నాగమ్మ, చందాల భిక్షం, ఖాసీం, వెంకటరెడ్డి, సైదా, నర్సింహాచారి, తిరుపతయ్య, గోపరాజు, తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

మునగాల : సంగారెడ్డిలో ఈనెల 25 నుంచి నాలుగు రోజుల పాటు జరిగే సీపీఎం రాష్ట్ర నాల్గవ మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా నాయకుడు మేదరమెట్ల వెంకటేశ్వరావు కోరారు. ఈమేరకు శనివారం మండలంలోని కొక్కిరేణిలో పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో మహాసభల వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు నందిగామ సైదులు, గ్రామశాఖ నాయకులు రేఖ లింగయ్య, రావులపెంట వెంకన్న, రావులపెంట బ్రహ్మం, కామళ్ల ప్రసాద్ పాల్గొన్నారు.

మట్టపల్లిలో కొబ్బరికాయల విక్రయానికి వేలం

- రూ.11.75 లక్షల ఆదాయం

మఠంపల్లి : మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఏడాది పాటు కొబ్బరికాయలు విక్రయించుకునేందుకు శనివారం దేవాదాయ శాఖ అధికారులు బహిరంగ వేలం నిర్వహించారు. వేలం పాటలో నల్లగొండకు చెందిన పూల శ్రీనివాస్ రూ.11 లక్షల 75వేలకు కొబ్బరికాయలు అమ్ముకునే హక్కును దక్కించుకున్నట్లు ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, ఈఓ నవీన్‌కుమార్ తెలిపారు. కొబ్బరి చిప్పలు పోగుచేసుకునే హక్కు కోసం సరియైన వేలం రాకపోవడంతో తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

శ్మశాన వాటిక ఏర్పాటుకు స్థల పరిశీలన

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : చింతలపాలెంలో ఎస్సీల శ్మశాన వాటిక ఏర్పాటు కోసం స్థలాన్ని ఆర్డీఓ శ్రీనివాసులు శనివారం పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ సురేందర్‌రెడ్డి, స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

వానరానికి అంత్యక్రియలు

గరిడేపల్లి : మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్సు స్టేషన్ సమీపంలో శనివారం సాయంత్రం లారీ ఢీకొని కోతి మృతి చెందింది. గరిడేపల్లిలోని గుండాలమిట్ట ప్రాంతానికి చెందిన యువకులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి వనరానికి అంత్యక్రియలు నిర్వహించారు. కొలిపాక మహేష్, సొంటి గోపి, షేక్ సాదిక్, రెబ్బ శివ, రావుల గోపి, అనంతు గోపి తదితరులు పాల్గొన్నారు.

రెండు ఇసుక లారీల పట్టివేత

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : ఏపీ నుంచి తెలంగాణకు అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు లారీలను శనివారం చింతలపాలెం మండలంలో పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ అంతిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీలోని జగ్గయ్యపేట వైపు నుంచి చింతలపాలెం వైపు అక్రమంగా ఇసుకను తీసుకొస్తున్న రెండు లారీలను దొండపాడు గ్రామ శివారులో పోలీసులు పట్టుకున్నారు. వాటిలో ఒక లారీ డ్రైవర్ జడ సురేష్ హైదరాబాద్‌కు ఇసుకను తీసుకెళ్తుంతుండగా మరొక లారీ డ్రైవర్ ఎస్‌కె నాగ సైదా మేళ్లచెరువుకు ఇసుకను తరలిస్తున్నారు. దీంతో రెండు లారీలను స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

చికిత్స పొందుతూ మాజీ వార్డు సభ్యుడు మృతి


రాముడు (ఫైల్)

మఠంపల్లి: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన గ్రామ మాజీ వార్డు సభ్యుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతిచెందాడు. మఠంపల్లి మండలం లాలితండా గ్రామ పంచాయతీ మాజీ వార్డు సభ్యుడు బానోతు రాముడు(30) గత నెల 4వ తేదీన బక్కమంతులగూడెం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. అప్పటి నుంచి హైదరాబాద్‌లోని ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతిచెందాడు. మృతుడు ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. రాముడు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గిరిజన శక్తి జిల్లా యూత్ అధ్యక్షుడు బాలునాయక్ తదితరులు కోరారు.

బడీడు పిల్లలను బడిలో చేర్పించాలి


ఇటుక బట్టీ వద్ద బడీడు పిల్లల వివరాలు నమోదు చేసుకుంటున్న సీఆర్పీ వెంకటేశ్వర్లు

మునగాల : బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని విద్యాశాఖ సీఆర్పీ రాంపగు వెంకటేశ్వర్లు కోరారు. బడీడు పిల్లలపై సర్వేలో భాగంగా శనివారం మండలంలోని వెంకట్రాంపురం శివారులో గల ఇటుక బట్టీల వద్ద ఒరిస్సా రాష్ట్రానికి చెందిన పిల్లలను ఆయన గుర్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటుక బట్టీల వద్ద బడీడు పిల్లలకు వలంటీర్‌ను నియమించి ఒరిస్సా భాషలో విద్య నేర్పించాల్సిన బాధ్యత బట్టీల యజమానులు తీసుకోవాలన్నారు.

కమ్యూనిస్టు యోధుడు.. ‘దొడ్డా’

- నేడు దొడ్డా నర్సయ్య వర్ధంతి సభ
- ఏర్పాట్లు చేసిన సీపీఐ నేతలు
- హాజరుకానున్న రాష్ట్ర నాయకులు

చిలుకూరు : స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, హుజూర్‌నగర్ మాజీ ఎమ్మెల్యే దొడ్డా నర్సయ్య వర్ధంతిని ఆదివారం చిలుకూరు మండల కేంద్రంలో నిర్వహించనున్నారు. ఈమేరకు స్థానిక సీపీఐ నాయకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర నేతలు హాజరుకానున్నట్లు వారు తెలిపారు.

చిన్నవయసులోనే కార్యకర్తగా..

చిలుకూరు చరిత్రను చరిత్ర పుటల్లోకెక్కించిన 8వ అష్టాంధ్ర మహాసభ 1941లో జరిగింది. ఆనాడు జరిగిన అష్టాంధ్ర మహాసభలో చిన్న వయస్సులో ఉన్న దొడ్డా నర్సయ్య కమ్యూనిస్టు కార్యకర్తగా సాయుధ పోరాట యోధులు రావినారాయణరెడ్డి, ధర్మభిక్షం, ఆరుట్ల లక్ష్మీనరసింహారెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మగ్దుం మొహిద్దీన్, కమలాదేవి, మల్లు స్వరాజ్యం, భీంరెడ్డి నరసింహారెడ్డి నేతృత్వంలో పనిచేశారు. అనతి కాలంలోనే ఆయన పేద ప్రజల పక్షాన నిలబడ్డారు. రజాకార్లు, పెత్తందారి ఆధిపత్యానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో భాగంగా జగ్గయ్యపేట క్యాంప్ దళానికి నాయకత్వం వహించారు. అనాడు రజాకార్లకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాటం సాగుతున్న సమయంలో హుజూర్‌నగర్ తాలుకా చింతలమ్మగూడెం దళ సభ్యులంతా భోజనం చేస్తుండగా సమాచారం అందుకున్న పోలీసులు ఒక్కసారిగా దాడులు చేశారు. దీంతో దళ సభ్యులంతా పరారై కృష్ణానది పరివాహక ప్రాంతంలో తలదాచుకున్నారు. కానీ ఆ సమయంలో దొడ్డా నర్సయ్య చాకచక్యంగా దళ సభ్యులు ఒక్కొక్కరిని పోలీసుల దాడుల నుంచి కాపాడారు. ఈ క్రమంలో చిలుకూరుకు చెందిన దళ సభ్యుడు గండెల పుల్లయ్య పోలీసుల బరిశె పోటుకు గురై స్పృహ కోల్పోయాడు. దీంతో దొడ్డా నర్సయ్య తన వద్ద నుంచి స్టెన్ గన్‌తో పోలీసులను ఎదురించి తన భుజంపై వేసుకొని ఏడు అడుగులు ఉన్న పాత గోడను దూకి పుల్లయ్యను రక్షించుకున్నాడు. అలాగే బేతవోలు దొరకు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి బేతవోలు గడిపై దాడి చేసి తగలబెట్టిన యోధుడు దొడ్డా నర్సయ్య.


దొడ్డా నర్సయ్య (ఫైల్)

హుజూర్‌నగర్ ఎమ్మెల్యేగా..

1957లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో హుజూర్‌నగర్ శాసన సభ్యుడిగా ఎన్నికయ్యారు. దొడ్డా నర్సయ్య. కమ్యూనిస్టు పార్టీలు ఉమ్మడిగా ఉన్న రోజుల్లో అప్పటి కాంగ్రెస్ నాయకుడు అక్కిరాజు వాసుదేవరావుపై దొడ్డా నర్సయ్య అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. ఒక పక్క పేదల పక్షాన నిలబడి ఉద్యమాలు కొనసాగిస్తూనే మరో పక్క సీపీఐ బాధ్యతలు తీసుకొని జిల్లాలో ఎందరో కమ్యూనిస్టు నాయకులను తయారు చేసిన ఘనత దొడ్డా నర్సయ్యకే దక్కింది. 1978లో హుజూర్‌నగర్‌లో జరిగిన సీపీఐ 8వ జిల్లా మహాసభలో పార్టీ జిల్లా కార్యదర్శిగా పగ్గాలు చేపట్టారు. నాటి నుంచి వరుసగా మూడు సార్లు 9 ఏళ్ల పాటు పార్టీ జిల్లా కార్యదర్శిగా పనిచేశారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న ఎంతో మందికి సమరయోధుల పెన్షన్లు మంజూరు చేయించిన మహనీయుడు దొడ్డా నర్సయ్య.

ముగిసిన నవోదయ ప్రవేశ పరీక్ష

- విద్యార్థుల హాల్‌టికెట్ నంబర్లు ఇన్విజిలేటర్ తప్పుగా బబ్లింగ్ చేశారని తల్లిదండ్రుల ఆరోపణ
- పరీక్ష కేంద్రం వద్ద ఆందోళన

కోదాడ : పట్టణంలో శనివారం నిర్వహించిన నవోదయ ప్రవేశ పరీక్ష ముగిసింది. బాలుర ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సెంటర్లలో విద్యార్థులు పరీక్ష రాశారు బాలుర పాఠశాలలో 170 విద్యార్థులకు గాను 147 మంది పరీక్ష రాయగా 23 మంది గైర్హాజరయ్యారు. బాలికల పాఠశాలలో 216 మందికి గాను 195 మంది పరీక్ష రాయగా 21 మంది హాజరు కాలేదు. ఇదిలా ఉండగా బాలికల పాఠశాల సెంటర్‌లో ఇద్దరు విద్యార్థుల హాల్ టికెట్ నంబర్లను ఇన్విజిలేటర్ తప్పుగా బబ్లింగ్ చేశారని విద్యార్థులు, పిల్లల తల్లిదండ్రులు ఆరోపించారు. ఓ ఇన్విజిలేటర్ తన హాల్ టికెట్ నంబర్ 3612924కు బదులుగా 9612924గా బబ్లింగ్ చేసిందని, ఇదేంటని అడిగితే దాన్ని గట్టిగా రబ్ చేయడంతో ఓఎంఆర్ షీట్ చినిగిపోయిందని తెలిపారు. తమకు న్యాయం చేయాలని విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. పోలీసులు వచ్చి వారికి సర్దిచెప్పి పంపించారు. ఈ విషయంపై పరీక్ష నిర్వాహకులు స్పందించ లేదు.


హాల్ టికెట్ నంబర్ బబ్లింగ్‌పై పరీక్ష కేంద్రం వద్ద చర్చిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

ఎన్టీ రామారావుకు ఘన నివాళి


హుజూర్‌నగర్ : ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించి మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు


మునగాల : వృద్ధాశ్రమంలో అన్నదానం చేస్తున్న టీడీపీ నాయకులు

కోదాడరూరల్ : కోదాడలో మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు 29వ వర్ధంతిని టీడీపీ నాయకులు, కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం నాయకులు, అభిమానులు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో ఖమ్మం క్రాస్ రోడ్, మున్సిపల్ కార్యాలయం సమీపంలోని ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పరిపాలనలో మార్పు తెచ్చిన ఎన్టీఆర్

హుజూర్‌నగర్ : పరిపాలనలో మార్పు తెచ్చిన నేత, మాజీ సీఎం ఎన్టీఆర్ అని టీడీపీ జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా హుజూర్‌నగర్‌లో కోదాడ రోడ్డులో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు మండవ వెంకటేశ్వర్లు, కసిరెడ్డి శేఖర్‌రెడ్డి, ఆళ్ల భాగ్యమ్మ, పి.జంగయ్య, టి.రాములు, నాగయ్య, రోషపతి, కనకరత్నం, నాగేశ్వరరావు, వంశీ, గోపి, వెంకటేశ్వర్లు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు

టౌన్ హాల్‌లో..

పట్టణంలోని టౌన్ హాల్‌లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. షేక్ అలీ, ఎం.శ్రీనివాస్. బెల్లంకొండ రామజోగి, వెంకటేశ్వర్లు, అంజి, అంజయ్య, శ్రీను, సత్యనారాయణ, సోములు, వెంకన్న పాల్గొన్నారు.

మహనీయుడు.. ఎన్టీఆర్

గరిడేపల్లి : పేదల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు ఎన్టీఆర్ అని టీడీపీ నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ అడహక్ కమిటీ సభ్యుడు మండవ వెంకటేశ్వర్లుగౌడ్ అన్నారు. శనివారం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టీడీపీ మండల అధ్యక్షుడు కీసరి నాగయ్య, కస్తాల కనకరత్నం, పాతకోటి లింగారెడ్డి, మాచర్ల రవి, రవీందర్, రహీం, తిరపయ్య, పాండునాయక్, లక్ష్మి, సుబ్బయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేరేడుచర్లలో..

నేరేడుచర్ల : దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు వర్ధంతిని శనివారం నేరేడుచర్లలో నిర్వహించారు. ప్రధాన కూడలిలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాసుగోటి జంగయ్య, ఇంజమూరి వెంకటయ్య, నిమ్మగడ్డ సుబ్బారావు, సుంకరి క్రాంతికుమార్, పుల్లయ్య, రాజేశ్వర్‌రావు, పిచ్చయ్య పాల్గొన్నారు.

నడిగూడెంలో..

నడిగూడెం : మండల కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో శనివారం దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతి నిర్వహించారు. పార్టీ నాయకులు దేవరంగుల వీరన్న, దుర్గారావు, పల్లవు నాగేశ్వరరావు, గుడపల్లి సీతయ్య, చిలికేశ్వరపు లింగరాజు, బురుగడ్డ థామస్, గణేష్, నర్సయ్య, పాల్గొన్నారు.

చిలుకూరులో..

చిలుకూరు : మండల కేంద్రంలో శనివారం మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతిని టీడీపీ నాయకులు నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సాతులూరి గురవయ్య, నాయకులు కొల్లు నర్సయ్య, కొండా సోమయ్య, కొల్లు సత్యనారాయణ, మరీదు శ్రీను, మస్తాన్, కొల్లు భాస్కర్, గుండు వీరబాబు, శ్రీమన్‌నారాయణ, పట్టా నాగరాజు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

మోతెలో..

మోతె : మండల కేంద్రంతో పాటు తుమ్మలపల్లి, మామిళ్లగూడెం, విభళాపురం, రాంపురంతండాల్లో శనివారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా మోతెలో టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కోడెవాసు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర మాజీ కార్యదర్శి బయ్యనారాయణ, మహేష్, రాములు, నర్సయ్య, సైదులు, రవి, మోషయ్య, అఖిల్ పాల్గొన్నారు.

అనాథాశ్రమంలో అన్నదానం

మునగాల : మాజీ ముఖ్యమంత్రి, ప్రముఖ సినీనటుడు నందమూరి తారకరామారావు 29వ వర్ధంతిని బుధవారం మండలంలోని నర్సింహాపురంలో గల శ్రీకోదండరామస్వామి కల్యాణ మండపం ప్రాంగణంలో సామాజిక ఉద్యమకారుడు వేమూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆయన అభిమానులు నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ముకుందాపురంలో గల ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, టీడీపీ నాయకులు ఓరుగంటి ప్రభాకర్, కొల్లు వెంకటేశ్వరరావు, కనగాల నరసింహారావు, నల్లూరి రవి, కిన్నెర వెంకటేష్, అల్లి చినరామయ్య, లక్ష్మయ్య, కనకారావు, గోపి, సైదా పాల్గొన్నారు.

లక్ష డప్పులతో దరువేస్తాం.. హక్కులను సాధిస్తాం

మఠంపల్లి : హైదరాబాద్‌లో ఫిబ్రవరి 7న మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో జరగనున్న లక్ష డప్పులు- వేల గొంతుకలు మహా ప్రదర్శనలో లక్ష డప్పులతో దరువేస్తాం.. హక్కులను సాధిస్తామని ఎంజేఎఫ్ రాష్ట్ర నాయకుడు పడిశాల రఘు అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ సాధన కోసం జరిగే ఈసభకు ఎంజేఎఫ్ రాష్ట్ర కమిటీ పూర్తి మద్దతు తెలుపుతుందని తెలిపారు. సంఘం జిల్లా అధికార ప్రతినిధి దేవపంగు బాబు, కొమ్ము మహేష్, పల్లె సుధాకర్, చిలక సైదులు, మంగయ్య, తదితరులు ఉన్నారు.